# సుందర్‌నగర్‌లో ఎన్.టి.ఆర్ వైద్య శిభిరం ప్రారంభం

## ఉచిత వైద్య శిబిరంలో ట్రస్టు ఛైర్మన్ డా॥ మూర్తి

రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి శనివారం తేది: 14-04-2018 న స్థానిక సుందర్‌నగర్‌లోని 3వ వార్డు సామాజిక భవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని డా॥ ఎం.వి.వి.ఎస్. మూర్తి ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, కడుపులో కణితలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. వన్‌టౌన్‌లో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.కంటి పరిక్షల అనంతరం అవసరమైన వారికి ఆపరేషన్లను ఉచితంగా చేయిడం, ఉచితంగా కళ్ళజోళు ్ళ అందజేస్తామన్నారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 150 మందికి దంత పరీక్షలు, 150 మందికి కంటి వైద్య పరీక్షలు, 150 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు నల్లూరి భాస్కరరావు, పైలా నాగేశ్వరరావు, ఒమ్మి సన్యాసిరావు, పోలారావు, ట్రస్ట్ నిర్వాహకులు, ఆళ్ల శ్రీనివాసు, దేవారెడ్డి, దొడ్డి రమణ, పి.వి.రామారెడ్డి, శంకరావు, దొరబాబు, పాండు తదితరులు పాల్గొన్నారు.

**తేది: 14-04-2018,** **నిర్వాహకులు**

**విశాఖపట్నం.** **ఎన్‌టిఆర్ సేవా సమితి మరియు ఎమ్‌పిఎమ్ ట్రస్టు**